# గ్రామాల్లో క్షుద్ర పూజల కలకలం

**బాధితుల దగ్గర వేలకు వేల రూపాయలు గుంజుతున్న వైనం**

**మూఢ నమ్మకాలతో వణికిపోతున్న ప్రజలు**

**ఇంత జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు**

**షణ్ముఖ వెలుగు శంకరపట్నం మాన కొండూరు ప్రతినిధి అక్టోబరు 19:** శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లో క్షుద్ర పూజలు చేసే జాదూ గాళ్లు చెలరేగిపోతున్నారు అమావాస్య పౌర్ణమి లాంటి దినాలలో క్షుద్ర పూజలు చేస్తూ వారి దగ్గరికి వచ్చే బాధితుల నుండి వేల రూపాయలు కొల్లగొడుతున్నారు మండలంలోని తాడికల్ కొత్త గట్టు అంబాలాపూర్ కరీంపేట మొలంగూర్ కేశవ పట్నం లాంటి గ్రామాలలో క్షుద్ర పూజలు చేస్తూ కొందరు వ్యక్తులు లక్షల రూపాయలు సంపాదించుకుంటున్నారు ఉదాహరణకు ఒక గ్రామంలోని వ్యక్తి సంవత్సరం కాలం క్రితం వరకు ఎటువంటి భూములు ఇల్లు లాంటి లేకపోగా కొద్ది రోజుల్లోనే వైభవంగా ఇల్లు నిర్మించుకొని ఇంటి లోపల ఇంటీరియర్ కు పది లక్షల రూపాయలు ఖర్చు చేసుకున్నాడని గ్రామస్థులు గుసగుసలాడుకుంటున్నారు .

గ్రామాల్లోని మూడు రహదారుల దగ్గర ఆదివారం వచ్చిందనగానే నిమ్మకాయలు కోడిగుడ్లు ఇస్తారా ఆకులో పెట్టి



దాని చుట్టూ కుంకుమ పసుపు చల్లుతున్నారు ఇది చూస్తున్న గ్రామ ప్రజలు అటు వెళ్ళాలి అంటేనే జంకుతున్నారు రాత్రివేళల్లో ఇండ్లలో నుండి బయటకి రావడం లేదు రెండు రోజుల క్రితం ఒక గ్రామంలోని ప్రభుత్వం నిర్మించిన పల్లె ప్రకృతి వనం లో రాత్రి వేళ క్షుద్ర పూజలు జరిగాయి క్షుద్ర పూజలు చేసే వ్యక్తి రాత్రి 11 గంటల తర్వాత పల్లె ప్రకృతి వనంలో పసుపు కుంకుమ అమ్మాయిలకు సంబంధించిన చెప్పులు బట్టలు, కొబ్బరి కాయలు తీసుకొని ఒక ముగ్గు లాంటిది గీసి దానిలో ఆ వస్తువులను అన్ని ఉంచి పూజ నిర్వహించాడు నెల రోజుల క్రితం కూడా అదే స్థలంలో ఆ వ్యక్తి పూజ చేశాడని ప్రాథమిక సమాచారం.



5జి టెక్నాలజీ యుగంలో కూడా ప్రజలు ఇలాంటి పిచ్చి వ్యక్తులను నమ్ముతూ డబ్బులను వృధా చేసుకుంటున్నారు . కొత్త గట్టు గ్రామంలో 15 రోజుల క్రితం జడ్పీ హైస్కూల్ పక్క నుండి వెన్నంపల్లి వెళ్లే రహదారి కూడలిలో విస్తారి ఆకు లో అన్నం క్రోడిగుడ్డు కుంకుమ పసుపు వేసి ఉంచారు మాన కొండూరు మండలం లో కూడా ఇలాంటి సంఘటనలే తరుచుగా జరుగుతున్నాయి మూఢనమ్మకాల ముసుగులో గ్రామాల్లోని కొందరు వ్యక్తులు ప్రజల అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు గ్రామాల్లో ఇంత జరుగుతున్నా పోలీస్ అధికారులు దాని గురించి పట్టించుకోకపోవడం కొసమెరుపు

# మందనపల్లిలో ఘనంగా అంజయ్య వర్ధంతి

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆలేరు సబ్ డివిజన్ నాయకులు డ్యాగల అంజయ్య 13వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అంజయ్య స్మారక స్థూపం వద్ద పార్టీ గ్రామ కార్యదర్శి తమ్మడి అంజయ్య అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సభలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ హాజరై మాట్లాడుతూ సర్పంచు గా అంజయ్య ఐదు సంవత్సరాలు నిజాయితీగా ప్రజలకు సేవలందించి గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు. పార్టీ ప్రజా సంఘాల కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ముందుండి నడిపించాడని గుర్తు చేశారు. ప్రజల కోసం పోరాడి అమరులైన విప్లవ ప్రజా నాయకుల ఆశయ సాధనకు అంకితమై పోరుబాటలో నడవాలని పార్టీ కార్యకర్తలకు ప్రజలకు పిలుపు నిచ్చారు. కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందాయని విమర్శించారు. పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయడానికి పార్టీ శ్రేణులు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ సీత కుర్రి మార్కండేయ కడకంచి సత్తయ్య కె బీరయ్య కె రమేష్ కొమ్మిడి గోపాల్ రెడ్డి ఇరుగదిండ్ల వెంకటేష్ ఆర్ ఉదయ్ దార యాదగిరి కొమ్మిడి నరసింహారెడ్డి శ్రీను లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత హామీలతో గద్దెనెక్కి హామీలు గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**యాసంగి సీజన్ వచ్చినా రైతులకు రైతు భరోసా రాక పాయె**

**వరి కోతలు 50% శాతం పూర్తయిన ఐకెపి సెంటర్లు ప్రారంభం కాక పాయె**

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 19:** వరంగల్ డిక్లరేషన్ పేరుతో రైతులకు అమలు చేస్తానన్న హామీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా పథకం కింద రైతులకు సంవత్సరానికి 15000 రూపాయలు సీజన్ కు ఎకరానికి 7500/- రూపాయలు ఇస్తానని చెప్పి ఇంత వరకు ఇవ్వలేదన్నారు. భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఏడాదికి ఎకరాకు 15000/- రూపాయలు ఇస్తామని చెప్పి అలాగే భూమి లేని ఉపాధి రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది అన్నారు. ఇప్పటికే వరి కోతులు యాభై శాతం పూర్తి అయిన గ్రామాలలో ఐకెపి సెంటర్లు ప్రారంభించలేదని అన్నారు. రైతులు పండించిన పంటను ఐకెపి సెంటర్లు ప్రారంభించక పోవడంతో దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలలో ఏ ఒక్క పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమైపోయారన్నారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలు అవలంబిస్తే రానున్న రోజులలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారన్నారు

## తాము చదువుకన్న పాఠశాలకు 1991వ ఏడవ తరగతి బ్యాచ్ వాటర్ ప్యూరీఫైర్ బహుకరణ



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు అక్టోబరు 19:** జిల్లా పరిషత్ పాఠశాల బోర్నపల్లిలో 1991 లో ఏడవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు రావుల వేణు సంపంగి రాజేందర్ మంచికట్ల కోటిలింగం ముక్క నర్సింగం జూపాక నరసింగం వారి మిత్రబృందం కలిసి వారు చదువుకున్న పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు సురక్షిత మంచినీరు తాగించుటకై జడ్పి హెచ్ ఎస్ బోర్నపల్లి పాఠశాలకు సుమారు పదివేల విలువగల వాటర్ వాటర్ ప్యూరిఫైయర్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బండ రాజిరెడ్డి తోకల శివారెడ్డి శ్రీనివాస్ ఆదర్శన్ రెడ్డి ఆంజనేయులు రాజయ్య నాగరాజు పృథ్వీరాజ్ సింగ్ సరోజ రేణుక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహుకరించిన వారికి పాఠశాల పక్షాన ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇన్ సెక్టీసైడ్ ఇండియా కంపెనీ వారి టోరి సూపర్ గడ్డి మందును ప్రారంభించిన రైతులు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 19:** మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో' ఇన్సెక్టిసైడ్ ఇండియా లిమిటెడ్ ట్రాక్టర్ బ్రాండ్ పురుగు మందుల కంపెనీ ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటలో వచ్చు కలుపు నివారణకు టోరీ సూపర్ అనే గడ్డి మందును రైతుల చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ రైతులచే గడ్డి మందును ప్రారంభించడం సంతోషంగా ఉందని ఈ గడ్డి మందులను ఏ విధంగా ఏ ఏ సమయాల్లో ఎలా వాడాలో వివరంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సేల్స్ ఎగ్జిక్యూటివ్ రాగం మల్లేష్ సేల్స్ ఆఫీసర్ భూక్య నరేందర్ సంజయ్ నరహరి రైతులు పాల్గొన్నారు.

# రెడ్డి ఐక్య వేదిక జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 19:** రెడ్డి ఐక్య వేదిక జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల భూమ రెడ్డి అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించగా నూతన అధ్యక్షునిగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని ప్రధాన కార్యదర్శిగా బద్దం శ్రీనివాస్ రెడ్డిని యువజన విభాగం అధ్యక్షుడిగా మేడారపు సతీష్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర స్థాయిలో బలమైన వేదికను రెడ్డి హక్కుల కోసం పోరాడుతున్నది రెడ్డి ఐక్యవేదిక అని రెడ్డిల ఐక్యత కోసం నూతన కార్యవర్గం ఎల్లవేళలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సుమన్ రెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి ఐక్యవేదిక నాయకులు రవీందర్ రెడ్డి మహేందర్ రెడ్డి మోహన్ రెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 21న ఆలేరు లో సిపిఎం పట్టణ మహాసభ




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబర్ 19:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీ లను ప్రభుత్వం పూర్తిగా అమలు చేయాలని సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలేరు లో సిపిఎం సబ్ శాఖ మహాసభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాగే రుణ మాఫీ జరిగినప్పటికీ బ్యాంకర్లు రైతులకు కొత్త రుణాలు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రైతులకు కొత్త రుణాలు ఇచ్చే విధంగా బ్యాంకు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 21న ఆలేరు వైఎస్ ఎన్ గార్డెన్ లో తలపెట్టిన సిపిఎం పట్టణ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వడ్డెమాన్ బాలరాజు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఘనగాని మల్లేశం కాసుల నరేష్ ఎండి మతిన్ ఎండి ఖలీల్ ఎండి అఖిల్ గొడుగు దాసు మొరిగాడి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుపై నే దృష్టి సారించాలి

**... ఆలేరు ఎస్సై రజనీకర్**




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబర్ 19:** విద్యార్థులు బాల్య వివాహాలకు డ్రగ్స్ కు దూరంగా ఉంటూ చదువు పైనే దృష్టి సారించాలని ఆలేరు ఎస్సై రజనీకర్ అన్నారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం బాల్య వివాహాలు డ్రగ్స్ విషయాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై రజనీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యసనాలకు తావివ్వకుండా భవిష్యత్తుకు మంచి మార్గం తయారు చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ సభ్యులు హరిబాబు స్వప్న నందిని సురేష్ కళాశాల సీనియర్ ఆధ్యాపకులు రవీందర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జూకంటి వెంకటేశ్వర్లు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవో 29 ని రద్దు చేయాలి

**బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్ డిమాండ్**



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 19:** రాజ్యాంగ విరుద్ధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 29 ని వెంటనే రద్దు చేయాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు అత్యధిక మార్కులు వచ్చిన ఓపెన్ క్యాటగిరి లో కలపకుండా రిజర్వేషన్ కేటగిరీలో కలిపి మరో బీసీ,ఎస్సీ,ఎస్టీ కి అవకాశం లేకుండా మోసం చేస్తూ అగ్రవర్ణాల వారికి అవకాశం కల్పిస్తున్న జీవో 29 వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జీవో 29 ని రద్దు చేయాలని గత కొన్ని రోజులుగా శాంతియుత నిరసనల దీక్షలు చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులపై లాఠీచార్జి చేయడాన్ని బీసీ సమాజ్ తీవ్రంగా ఖండిస్తూ అగ్రవర్ణ ఆధిపత్య కులాలకు అనుకూలంగా తీసుకువచ్చిన జీవో 29 ని రద్దుచేసి బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల,నిరుద్యోగుల జీవితాలను కాపాడాలి అని ఆయన కోరారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇటువంటి నిరసన దీక్షలు చేపట్టడం దురదృష్టకరమని రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన క్షణం నుంచి అగ్రవర్ణాల కు తొత్తుగా వ్యవహరిస్తూ ఉద్యోగాల విషయంలో అగ్రకులాల వాళ్లే ప్రభుత్వ ఉన్నతాధికారులుగా నియమించుకునే తలంపు గా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీనివాస్ సాగర్ అన్నారు.ఈ జీవో 29 రద్దు చేయకుంటే బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు నిరుద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత ను కూడగట్టుకోవాల్సి వస్తుందని భవిష్యత్తులో ఉద్యమం రూపంలో ముందుకు వచ్చి ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని శ్రీనివాస్ సాగర్ హెచ్చరించారు..

## ఘనంగా మహేందర్ నాయుడు పుట్టినరోజు వేడుకలు




**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 19:** వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో బీసీ పొలిటికల్ జేఏసీ మహేందర్ నాయుడు జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేడుకల్లో హజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేయించి శాలువాలు కప్పి బొకే లు జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి వడ్డే కృష్ణ మహా దేవన్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ విజయ్ శ్రీధర్ రెడ్డి తోకల రవి వడ్డే బాలస్వామి మన్నెంకొండ రవీందర్ రెడ్డి మనీ వర్ధన్ రెడ్డి రాములు కుర్మన్న సత్యనారాయణ మహేందర్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

